Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 113
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : శుక్రవారం
27—4—1956

27. 4. 56 తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

100339

రాయబారి యింటికి అగ్ని ప్రమాదం

దహేగ్, ఏప్రిల్ 26

నెదర్లాండ్స్‌లోని భారత రాయబారి శ్రీ ఎం.బి.కె. కపూర్ నివాస గృహంలోని రెండవ అంతస్తు పూర్తిగను, మొదటి అంతస్తు కొంతవరకును, నిన్న రాత్రి అగ్ని ప్రమాదానికి ఆహుతి అయినవి- ప్రాణహాని కలుగలేదు. 100,000 పౌండ్ల నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది. మంటల్ని రాయబారి భార్యయందు గుర్తించినది.

లోకసభచే రాష్ట్రాల బిల్లు సంయుక్త సెలక్టు కమిటీకి నివేదన

బొంబాయి సమస్య మినహా రాష్ట్రాలపునర్నిర్మాణానికి దేశప్రజల ఆమోదంలభించినందుకు హర్షం

హోంమంత్రిపంత్‌చే ప్రభుత్వ నిర్ణయాలకు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు నేడు లోకసభచే 51గురు సభ్యులు గల జాయింటు సెలక్టు కమిటీకి నివేదించబడింది. మూడురోజుల పాటు ఈ ప్రతిపాదనపై జరిగిన చర్చకు హోంమంత్రి సమాధాన మిస్తూ బొంబాయి నగర సమస్య మినహా రాష్ట్రాల పునర్నిర్మాణంలో దేశ ప్రజల ఆశీర్వచనాలు, సమర్థన లభిస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. వివిధనిర్ణయాలను గురించికూడ ఆయన వివరించారు.

లోకసభ నేడు రాష్ట్రాలపునర్నిర్మాణబిల్లును 51 గురు సభ్యులుగల సంయుక్త సెలక్టు కమిటీకి నివేదించినది. మే 14వ తేదీలోగా సభకునివేదికను సమర్పించాలని కమిటీకోరబడింది. ఈకమిటీసభ్యులలో 34గురు లోకసభకు, 17 గురు రాజ్యసభకు చెందినవారు.

సెలక్టుకమిటీకిబిల్లును నివేదించాలనే హోంమంత్రి పండిట్‌పంత్ ప్రతిపాదనపై సభ మూడురోజులు పూర్తిగా చర్చజరిపింది. హోంమంత్రి మరియు సుమారు 50 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

హోంమంత్రి నేడు చర్చకుసమాధానమిచ్చినప్పుడు ఢిల్లీ, హిమాచల ప్రదేశ్ రాష్ట్రాల మంత్రులుకొందరు విజిటర్ల గ్యాలరీలోఉన్నారు.

పండిట్‌పంత్ చర్చకు సమాధానమిస్తూ బొంబాయినగర సమస్య యింకా వివాదానికి దారితీస్తున్నా భారతదేశంలోని రాష్ట్రాలను పునర్నిర్మించాలనే ఈ ప్రతిపాదనకు దేశప్రజలలో అధికసంఖ్యాకులు హర్షం వెలిబుచ్చారన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్‌నివేదికను ప్రభుత్వం మార్చిన కారణాలను హోంమంత్రి వివరించారు. వివిధప్రాంతాలలోని ప్రజాభీరుచి ననుసరించే ఈమార్పులు చేయబడినవని ఆయనన్నారు.

భారతదేశ పరిపాలనాపటాన్ని మార్చడం చాల చిక్కయినప్రశ్న ఈ సున్నితమైన సమస్య సభ్యులు ప్రజలసహకారం, సుహృద్భావంతో పరిష్కరించబడును.

నేడు వివాదం చాలవరకు బొంబాయినగర భవిష్యత్తును గురించేనని హోంమంత్రి అంగీకరించారు. సెలక్టుకమిటీ ఈబిల్లుకు మరింత మెరుగు పెట్టగలదని, బిల్లు అంతిమస్వరూపంలో భారతదేశంలోని ప్రతిపౌరునికీ సంతృప్తిని కల్గించగలదనే ఆశాభావాన్ని శ్రీ పంత్ వెలిబుచ్చారు

వచ్చే కొద్దిమాసాలలో భారతదేశ రాష్ట్రాల నూతనస్వరూపం పూర్తిఅయ్యేనరికి మనందరివాంఛితాలు, స్వప్నాలు ఈడేరగలవని, ఈభూమిలో నివశిస్తున్న ప్రతిపౌరుని సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ఆర్థిక పురోభివృద్ధికి అందరూకలసి కృషిచేయగలరని ఆయన ఆశించారు

శ్రీ పంత్ చర్చను సమీక్షిస్తూ చేసిన ప్రసంగంలో సెలక్టుకమిటీ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాల్ని గమనించగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

కామత్ సవరణ తోసివేత

ఇంతకుముందు సెలక్టుకమిటీకి నివేదించాలనే ప్రతిపాదనను సభలోని మెజారిటీ ఆమోదించాలని శ్రీ హెచ్.వి. కామత్, ఆనందనంబియార్ తెచ్చిన సవరణను సభ నిరాకరించినది.

ఈబిల్లు రాజ్యాంగాన్నే సవరించగోరుతున్నది గనుక తగు మెజారిటీలో ఈప్రతిపాదన జరగడం అవసరమని వారు వాదించారు.

శ్రీపంత్ తన ప్రసంగంలో సభలోని చర్చ చాల ఉపయుక్తమైనదని, సభ్యుల ఉద్రిక్తతను తగ్గించినదని అన్నారు. ఎన్. ఆర్. సి. నివేదిక బయల్పడగానే కోన్ని చోట్ల కలతలు జరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

బొంబాయి సమస్య

నేడు ఈ విషయమై ఎక్కువ వివాదాస్పదంగా మారినది. బొంబాయి సమస్య అని హోం మంత్రి అన్నారు. ఈసమస్య సభలోనూ, బయటా కూలంకషంగా పరిశీలించబడింది. ఈచిక్కు సమస్య మినహా మిగిలిన సమస్యలన్నీ ప్రజాస్వామ్య పద్ధతిలో సంతృప్తికరంగా పరిష్కరించబడినవి.

ప్రభుత్వం ఎట్టిమార్పులూ చేయకుండా కమీషన్ నివేదికనే అమలుజరపాలనే వాదాన్ని ప్రస్తావించి, కమీషన్ నివేదికకు తగుప్రాధాన్యం యిచ్చి కొన్ని ప్రాంతాల ప్రజల వాంఛితాల ప్రకారం వివాదాలను పోగొట్టడానికి ఆమార్పులు అవసరమైనవని హోం మంత్రి అన్నారు.

బొంబాయి ద్విభాషారాష్ట్రంగా ఉండాలని కమీషన్ సిఫార్సు చేసింది. కాని ప్రభుత్వం నగరం కేంద్ర పాలిత రాష్ట్రంగా ఉండాలని సూచించినది. కాని విదర్భను మహారాష్ట్రలో చేర్చాలని మహారాష్ట్రులు కోరారు- వారి అభ్యర్థన నిరాకరించబడింది. ఒకే మరాఠీ రాష్ట్రం ఉండేటట్లు మరాట్వాడా, విదర్భలను యితర మహారాష్ట్ర జిల్లాలతో విలీనము చేయడం జరిగింది. దీనికి ఏమీ అభ్యంతరం కలగలేదు. కాని బొంబాయి నగరంవిషయంలోనే అభ్యంతరం తెలుపబడింది. బొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్‌లు చేరిన పెద్ద ద్విభాషా రాష్ట్రం ఏర్పడితే తాను ఎక్కువగా సంతోషించేవాడినని ఆయనన్నారు. ఇది చాలమందిని సంతృప్తిపరిచేది.

ఆంధ్ర-తెలంగాణ లీనీకరణ

పరిశిష్ట హైద్రాబాద్ (తెలంగాణ)ను ఆంధ్రలో విలీనంచేసి పెద్ద తెలుగు రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విషయంలో ఆంధ్ర ప్రజలు తమ చిరకాల వాంఛితాలు సఫలీకృతం కావడానికి ఎదురు చూస్తున్నారని, వారు ఈ లీనీకరణకు సహకరిస్తారని హోంమంత్రి శ్రీపంత్ అన్నారు. కమీషన్ నివేదిక నుండి ఏర్పాటు చేయబడిన ఈ మార్పు అందరికీ సంతృప్తిని కల్గించినందుకు సంతోషిస్తున్నానని ఆయనన్నారు.

బళ్ళారి సమస్య

బళ్ళారిని కర్నాటకలో చేర్చాలని కమీషన్ సిఫార్సు చేయలేదు కాని తుంగభద్ర ప్రాజక్టు అమలు, పరిపోషణ, నిర్వహణకుగాను బళ్ళారిని కర్నాటకలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించినదని శ్రీ పంత్ అన్నారు. ఆంధ్ర తెలంగాణలు లీనీకరణ జరుగుతున్నందున అక్కడి ప్రజలు కొద్ది భూభాగం విషయమై ఆక్షేపించరని పంత్ అన్నారు. అందువలన కమీషన్ సిఫార్సును మార్చడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యతను గైకొన్నది. ఈమార్పుకూడ అందరికీ తగినంత సంతృప్తిని కల్గించినదని ఆయన అభిప్రాయపడినారు.

హిమాచల ప్రదేశ్

హిమాచల ప్రదేశ్‌ను ప్రస్తుతానికి ప్రత్యేకంగా ఉంచబడుతుందని, ఆతరువాత పంజాబ్‌లో అదివిలీనం అవుతుందని ఆయనన్నారు.

పంజాబీ రాష్ట్రం

పండిట్ పంత్ పంజాబ్ సమస్యను ప్రస్థావించి చక్కని రాష్ట్ర నిర్మాణానికి పంజాబ్, పెప్సులు విలీనం చేయబడునని శ్రీ పంత్ అన్నారు. అక్కడ రెండు ప్రాంతీయ మండలాలు నెలకొల్పబడుతాయి. గొప్ప సహజ సంపదలుగల పంజాబ్ దేశంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకోగల దన్నారు. అక్కడ నివసించే ప్రజలు వీరులు.

బెంగాల్ - బీహార్

బెంగాల్- బీహార్ లీనీకరణజరుగుతుందోలేదో యింకా తమకు తెలియదని, దానిపై వివాదంఅనవసరమని పంత్ అన్నారు.

లీనీకరణ ప్రతిపాదన విరమించబడిందా? అని శ్రీ సంబిహార్ అడిగారు.

"మీకంటె ఎక్కువ నాకుతెలియదు. నేను ఆరాష్ట్రాల అభిప్రాయానికి వేచివున్నాను. ఉభయ రాష్ట్రాల అంగీకారంతోనే విచార్య అయినా గైకొనబడుతుంది" అని పంత్ అన్నారు.

రాష్ట్రాలంటే ముఖ్యమంత్రులేనా అని శ్రీ చౌదరి ప్రశ్నించగా మీరుప్రజలతో సంప్రతిస్తారని శ్రీ పంత్ అన్నారు. ఈవిషయమై ఇతర రాష్ట్రాల విషయంవలెనే ప్రజాభీష్టం పాటించబడగలదని శ్రీ పంత్ హామీయిచ్చారు. అందువలన చివరకు ఏమిజరిగినా ప్రజలయిష్టంపైనే జరుగుతుంది. సెలక్టు కమిటికి ఈ విషయంతో సంబంధంలేదన్నారు.

జోనల్ కౌన్సిళ్ళు

ఆతరువాత హోంమంత్రి జోనల్ కౌన్సిళ్ళను ప్రస్తావించి "నేడు ప్రజలంగానున్న ప్రత్యేకతా భావాల నివారణకు ప్రధాని సూచించినమందు"అని పేర్కొన్నారు. ఈసూచనను ముఖ్యమంత్రుల సమావేశం ఆమోదించినది. వివిధ రాష్ట్రాలు సామాన్యసమస్యలు చర్చించడానికి సమావేశమవ్వడానికి యివి అవకాశమిస్తాయి.

ఢిల్లీరాష్ట్రపాలన

ఢిల్లీని కేంద్రపాలిత రాష్ట్రం చేయడం విషయాన్ని ప్రస్తావించి "విద్యధారిత్మక నగరమైన దీని పరిపాలన సమర్థవంతంగా, సంతృప్తికరంగా జరగాలి" అని పంత్ అన్నారు. దేశపరిపాలనఅంతాసభ కంటోన్మెంట్‌లలో ఉండటంవలన ప్రజాస్వామ్యవిరుద్ధమనేప్రశ్న లేదన్నారు. మణిపూర్‌కూడ ఆవిధంగానే ఉంటుంది. బొంబాయి ఈజాబితాలో చేరడం సంతోషదాయకం. అది దేశంలోని మహానగరం.

సరిహద్దు కమీషన్

అవసరమైతే సరిహద్దు కమీషన్ లు నియమించ బడగలవని, ఈవిషయమై రాజ్యాంగంలో పరిభుత్వానికిహక్కున్నదని శ్రీపంత్ అన్నారు

హైకోర్టు జడ్జీలు

దేశంలోని వివిధరాష్ట్రాలలోని హైకోర్టు న్యాయమూర్తుల జీతాలలో చాల వ్యత్యాసమున్నదని శ్రీ పంత్ అన్నారు- రాష్ట్రాల పునర్నిర్మాణాంధృష్ట్యా వారివిషయాన్ని సుప్రీంకోర్టు ప్రభాకన్యాయమూర్తిగాని మరో ఉన్నతాధికారిగాని నిర్ణయించాలి.

ద్వితీయప్రణాళికలో రైల్వే ప్రయాణీకులసౌకర్యాలు

ఒక ప్రణాళికను తయారు చేయాలని లోకసభ అంచనాల కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అఖిలభారత రైల్వేలలో ప్రయాణీకులకు సౌకర్యాలను కల్గించడానికి విస్తృత ప్రణాళికను తయారు చేయాలని లోక సభ అంచనాల కమిటీ సిఫార్సుచేసింది. మూడేండ్లలో అన్ని స్టేషన్లలోనూ ముఖ్య సౌకర్యాలను కల్గించాలని, ముఖ్యమైన స్టేషన్లలో ఆతరువాతనే అదనపు సౌకర్యాలను కల్గించాలని కమిటీ పేర్కొన్నది.

ఈ సౌకర్యాలను సర్వే చేయడానికి ఒకచిన్న కమిటీని నెలకొల్పాలనికూడ అంచనాల కమిటీ సిఫార్సు చేసింది.

ప్రయాణీకుల సౌకర్యాలను గురించిన కమిటీ 25వ నివేదికను నేడు శ్రీమెహతా పార్లమెంటుముందుంచారు.

రైల్వేలు మూడోతరగతి ప్రయాణీకులకు కల్పించిన సౌకర్యాలను సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణం వైపు చేసే పురోభివృద్ధికి చిహ్నంగా గైకొనాలని కమిటీ పేర్కొన్నది.

ప్రథమ ప్రణాళికా కాలంలో ఈపనులకు కేటాయించిన మొత్తములో రు. 1,71కోట్లు వ్యర్థమైనందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ, ద్వితీయ ప్రణాళికలో ఈ విషయమై ఉగ్రశ్రద్ధ గైకొనాలని కమిటీ పేర్కొన్నది.

ప్రతి రైల్వేకు డిప్యూటీ జనరల్ మేనేజర్ (సౌకర్యాలు) పదవిని సృష్టించడాన్ని ఆహ్వానిస్తూ జిల్లా మరియు డివిజనల్ అధికారుల సహకారం అవసరమని కమిటీ పేర్కొన్నది.

రాజ్యాంగ సవరణ

లోకసభ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

రాజ్యాంగ (9వ సవరణ) బిల్లును సంయుక్త సెలక్టుకమిటీకి నివేదించాలనే హోంమంత్రి శ్రీ పంత్ ప్రతిపాదనపై నేడు లోకసభలో అసంపూర్ణ చర్చజరిగింది. రాష్ట్రాలపునర్నిర్మాణ ప్రతిపాదన వలన ఈబిల్లు అవసరమైనది.

చర్చలో పాల్గొన్న శ్రీ ఎస్. వీరస్వామి (కాం.) జోనల్ కౌన్సిళ్ల ఏర్పాటు రాజ్యాంగబద్ధం చేయాలన్నారు. బొంబాయిని మహారాష్ట్రములో చేర్చాలని పలువురు సభ్యులు అన్నారు. అయితే శ్రీమతి జయశ్రీ రాజె(కాం)బొంబాయిని ఏకభాషా రాష్ట్రంలో చేర్చరాదన్నది.

భాషాప్రాయుక్త మైనారిటీలకు కోర్టుద్వారా రక్షణలు కల్పించాలని శ్రీ సాధనమండ్ర గుప్త(కమ్యూ) అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల హైకోర్టు జడ్జీలకు ఒకేవిధమైన వేతనాలుండాలని శ్రీ కేశవఅయ్యంగార్ (కాం) అన్నారు. పంజాబ్‌లోను, తెలంగాణలోను ఏర్పాటు చేయబడే ప్రాంతీయ సంఘాలు ఒక 10 సంవత్సరాలవరకు మాత్రమేఉండాలని శ్రీ శేషగిరిరావు (కాం) కోరారు. రేపుకూడ చర్చ జరుగుతుంది.

తూ. బెంగాల్ కాందిశీకుల పునరావాసానికి కృషి

శ్రీ షా వివరణ: రాజ్యసభచే అప్రోప్రియేషన్ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

రాజ్యసభ నేడు 1956-57 కేంద్రబడ్జెటుకు చెందినఅప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించినది. ఈబిల్లును లోకసభ యిటీవలే ఆమోదించినది.

ఈబిల్లుపై జరిగిన రెండురోజుల చర్చకు రెవిన్యూ సివిల్ వ్యయాల శాఖామంత్రి శ్రీ ఎం.సి. షా సమాధానమిస్తూ తూర్పు బెంగాల్‌నుండి వచ్చే కాందిశీకులకు పునరావాసం కలిగించడానికి సాధ్యమైనచర్యల్ని ప్రభుత్వం గైకొంటున్నదన్నారు. వీరికై రు. 86 కోట్లను ఈసంవత్సరాంతానికి ఖర్చుచేయగలమన్నారు

పాకిస్తాన్ ఇండియాకు యివ్వాల్సినఆస్తులను పరిష్కరించడానికిఉభయదేశాల ఆర్థికమంత్రులు సమావేశంకావాలని ఇండియా సూచించినదన్నారు. పాకిస్తాన్ రు. 300 కోట్ల ఆస్తులుయివ్వాలి. 50 వార్షిక దఫాలలో దాన్నిచెల్లించాలని సూచించబడింది-

రాజ్యాంగాన్ని సవరిస్తేనేగాని రాకుమారులు, మహారాజులకు ప్రీవీ పర్సుల్ని నిలపజాలమని ఆయనన్నారు. చాలమంది పర్సుల్నితగ్గించుకొన్నారని, యిప్పుడు ఎవరికీ రు. 10 లక్షలకు ఎక్కువలభించడం లేదని ఆయనన్నారు-

పన్నులు ఎగగొట్టేవారిని పట్టుకోడానికి, ఆదాయపన్ను శాఖలో అవినీతిని నిరోధించడానికి చర్యలు గైకొనబడగలవన్నారు.

రక్షణమంత్రి డా॥ కట్జూకూడ ప్రసంగించినతరువాత సభలో లోకసభ ఆమోదించిన ఆర్థికబిల్లు పరిశీలనను చేపట్టినది- చర్చ రేపుకూడ కొనసాగుతుంది.

సోషలిస్టువ్యవస్థ సమాజనిర్మాణానికి కష్టించి పని చేయండి

దేశంలోని తొలి న్యూస్‌ప్రింట్ మిల్లుకు ప్రారంభోత్సవంచేస్తూ నెహ్రూ విజ్ఞప్తి

నేపానగర్, ఏప్రిల్ 26

భారత ప్రధాని నెహ్రూ నేటి ఉదయం భారతదేశంలోని తొలి న్యూస్‌ప్రింట్ (వార్తాపత్రికలు ముద్రించేకాగితం) మిల్లుకు ప్రారంభోత్సవంచేస్తూ సోషలిస్టువ్యవస్థ సమాజ నిర్మాణ ఆశయాన్ని సాధించడానికి కష్టించి పనిచేయవలసిందిగా దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేవలం నినాదాలు చేయడంవలన సోషలిస్టు వ్యవస్థ సమాజనిర్మాణం జరగదని ఆయన అన్నారు.



భారతదేశం ప్రస్తుతంగొప్ప పారిశ్రామిక విప్లవ పథంలో ఉన్నదని, మనం సంవత్సరాలతరబడి చేసిఉన్న ఫలితాలు కల్గడానికిగాను కష్టించి పని చేయడమే మార్గమని ప్రధాని అన్నారు.

ఈదేశం భూమిసాధించాలనికాము భావిస్తున్నదీ దాని విస్పష్టస్వరూపాన్ని తమ ముందుంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ద్వితీయ ప్రణాళిక

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి నేడు అనేక పరిశ్రమలు అవసరమున్నవని నెహ్రూఅన్నారు. పరిశ్రమలు ఎక్కువ కావాలంటే నిపుణులైన శిక్షితవ్యక్తులుఎక్కువగా కావలసి వుంటారు. పెట్టుబడి, భారీయంత్రాలను నెలకొల్పితేనేగాని పారిశ్రామిక రంగంలో దేశం అంతా అభివృద్ధిని సాధించలేదని ఆయన అన్నారు. దేశం నిత్యావసర వస్తువులు నేటినీ దిగుమతి చేసుకొనరాదని తన అభిప్రాయమన్నారు.

పారిశ్రామిక విధానం

భారతప్రభుత్వం తమ పారిశ్రామిక విధానాన్ని గురించి రెండు మూడు రోజులలో వివరణాత్మకమైన ప్రకటనను చేస్తుందని శ్రీ నెహ్రూ వెల్లడించారు. 8 సంవత్సరాలక్రితం అట్టి పాలసీ ప్రకటన చేయబడింది. కాని గత 8 సంవత్సరాలలో దేశం అనేకఒడుదుడుకులనుఎదుర్కొన్నది.

నేపా న్యూస్‌ప్రింటు మిల్లు

ఇండియాలో మొదటిది, ఆసియాలో పెద్దది అయిన నేపా న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీకి భారత ప్రధాని నెహ్రూ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఆరున్నరకోట్ల రూపాయల ఖర్చులో నిర్మించబడిన ఈ నేపా మిల్లు రోజుకు 100 టన్నుల న్యూస్ ప్రింటును ఉత్పత్తి చేయగలదు. భారత దేశంలోని మొత్తం 25లక్షల నర్క్యులేషన్ గల 330 పత్రికలకు సంవత్సరానికి కావలసియున్న 90,000 టన్నుల న్యూస్‌ప్రింట్‌లోనూ 40 శాతం ఈమిల్లులుఉత్పత్తి చేస్తారు.

1948లో ఒక ప్రైవేటు కంపెనీచే నెలకొల్పబడిన ఈమిల్లులు యిప్పుడు ప్రభుత్వ సహాయం యివ్వబడే పరిశ్రమగా మారింది. భారతప్రభుత్వం రెండున్నరకోట్ల రూపాయల్ని అప్పు యిచ్చినది. మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి యిందు రు. 2 కోట్ల విలువైన షేర్లున్నవి. మిగిలినవిప్రైవేటుషేర్లు.

కార్మికులు, మేనేజిమెంటుమధ్యేఉన్న పారిశ్రామిక ఒప్పందాన్ని చేసుకోవడంతో నేపామిల్లులు పారిశ్రామిక చరిత్రను సృష్టించినవి.

ఈ మిల్లులు గత పంచవత్సరంవిదేశాలనుండి దిగుమతి చేసుకొన్న సజ్జతో ఉత్పత్తిని ప్రారంభించినవి. సంవత్సరాంతానికి పూర్తిగా భారత

(7వ కాలం చూడుడు)

మోసగానియుక్తి!

హైద్రాబాద్, ఏప్రిల్ 26

చాల యుక్తితో చేసిన మోసం ఎలావుంటుందోనేడు జనరల్ పోస్టుఆఫీసువద్ద కెల్లడైనది.

ఆజంజాహిల్లోడ్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఒకఉద్యోగి స్టేట్ బ్యాంకులో చెక్కుమార్చిరు. 1,200రీనుకొని జి.పి.ఓ. కు స్టాంపులు కొనడానికి వచ్చాడు. కౌంటర్‌దగ్గర ఆడబ్బాగల సంచిని పెట్టి స్టాంపులడుగుతుండగా ఎవరో వచ్చి తననాణెము క్రింద పడిందన్నాడు. ఆనాణెము కొరకు యితడు క్రిందికి చూస్తుండగానే ఆసంచితో ఆతడు అదృశ్యమైనాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డా॥ వామనరావు

హైద్రాబాద్, ఏప్రిల్ 26

విద్యాశాఖ సీనియర్ ఆఫీసర్ డా॥ వి.సి. వామనరావు నేడు సీనియర్ డిప్యూటీడైరెక్టర్‌గా పదవీ స్వీకారం చేశారు. పబ్లిక్‌ఇన్స్ట్రక్షన్ కార్యాలయోద్యోగుల తరఫున ఆయనకు పూలమాల వేయబడింది. డి.పి.ఐ. డా॥ రాములాల్ కూడ హాజరైనారు.

ఉభయ నగరాలలో తీవ్ర ఉష్ణోగ్రత

రామగుండం, ఖమ్మం, భద్రాచలంలలో 111 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత

హైద్రాబాద్, ఏప్రిల్ 26

ఉభయ నగరాలలో గత రెండు రోజులనుండి ఉష్ణోగ్రతమామూలు కంటె 5 డిగ్రీలు ఎక్కువై ప్రజలకు చాల యిబ్బందిని కల్గిస్తున్నది. 105 డిగ్రీలవరకు ఉష్ణోగ్రత వుండి. రామగుండం, ఖమ్మం, భద్రాచలంలలో 111 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు చేయబడింది.

ధనికులైనవారు ఫంఖాలను పెట్టుకొని యిండ్లలోనే కదలకుండా ఉంటూ కాలం గడుపుతున్నా యితరులు వీధులలో తిరగవలసినవారు ఈ విషయమై చాల యిబ్బందికి గురి అవుతున్నారు. బస్సు, కూలుడ్రింక్సు అమ్మేవారికి చాల గిరాకీ పెరిగింది. పబ్లిక్ గార్డెన్సు, మూసీనదిగార్డెన్సులో కూడ చాలమంది ప్రజలు విశ్రమిస్తున్నారు. రాత్రి చాలసేపటివరకు టాంక్‌బండ్‌వద్ద కూడ చాలమంది చేరుతున్నారు.

(శివకాలం తరువాయి)

దేశపు సజ్జలోనే ఉత్పత్తిని ప్రారంభించినవి.

ఉత్పత్తి రోజుకు 10 - 15 టన్నులతో ప్రారంభమై యిప్పుడు 63 టన్నులైంది.

ప్రధాని నెహ్రూ నేడు ప్రారంభోత్సవంచేసిన సందర్భంగానుమారు 50 వేల మంది ప్రజలు వచ్చారు. నేపా మిల్లులున్న చిన్న పట్టణం 5000 జనాభాను కలిగిఉన్నది. అది నేడు ప్రధానికి స్వాగత మివ్వడానికి చక్కగా అలంకరించబడింది.

శ్రీ నెహ్రూను చూడడానికివచ్చే వేలాది ప్రజల్ని తీసుకొని వస్తూ ప్రత్యేక రైలు భూసావాల్, ఖాండ్వా బుర్హన్‌పూర్‌లనుండా నడపబడింది. ఒక గేటు న్యూస్ ప్రింట్ ఉత్పత్తిలో మూలవస్తువైన సవాయి కర్రతో నిర్మించ బడింది.

"బయటికి గెంటిస్తాను"

కామత్‌కు స్పీకర్ మందలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

లోకసభలో ఈవేళ స్పీకర్ అనంతశయనమయ్యంగార్ శ్రీ హెచ్. వి. కామత్‌ను "బయటికి గెంటివేయిస్తాను" అన్నారు.

ఆయన అంతపని చేయలేదుగాని వెంటనే కామత్ "నేను సిద్ధంగా ఉన్నాను. ఎవర్ని పంపిస్తారో, గెంటిండండి" అంటూ లేచారు.

రాజ్యాంగ సవరణబిల్లును సెలెక్టు కమిటీకి నివేదించాలంటే మూడింట రెండువంతుల మెజార్టీ ఉండాలన్న నిబంధనను తొలగించడానికి 169 వ రూలును సవరించే విషయంలో స్పీకరుకు కామత్‌కు వాగ్యుద్ధం సాగింది.

ఆకాశవాణి సాహిత్య గోష్ఠి

హైదరాబాద్, ఏప్రిల్ 26

ఏప్రిల్ 29, 30వ తేదీలలో జరుగనున్న ప్రథమ భారతీయ సాహితీ గోష్ఠిలో ప్రధాన భారతీయ భాషా సాహిత్య వేత్తలు పలువురు పాల్గొంటారు. సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ప్రధానమంత్రి అయిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సాహిత్య గోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ గోష్ఠిద్వారా వివిధ భాషలలోని సాహితీ కళా ఖండాలను శ్రోతలకు చవిచూపడమే కాకుండా వివిధభాషలలోనూ భావాభివ్యక్తీకరణలో సారస్వత వేత్తలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రజలయొక్కా, రచయితలయొక్క దృష్టిలోకి తేవడానికికూడా కృషి జరుగుతుంది. ఈ సాహితీ సమారోహాలను ఏటేటా ఏర్పాటు చేయాలని ఆలిండియా రేడియో సంకల్పించింది. భారతీయ కవితలో ఆధునిక పోకడలు అనేది యీ ఏటి గోష్ఠిలో ప్రధాన చర్చనీయాంశంగా ఉంటుంది. గోష్ఠిలో పాల్గొనే ప్రతినిధులు రేడియో ప్రసారం అంటే ఆసక్తి వహించే ఆకాశవాణి ఉద్యోగులు ప్రసారకారులు రచయితలు అయి ఉంటారు. హైదరాబాద్‌నుండి యీ గోష్ఠిలో పాల్గొడానికి శ్రీయుతులు రాయప్రోలు సుబ్బారావు, దాశరథి కృష్ణమాచార్యులుగార్లు రేపు బయలుదేరుతున్నారు. రేడియో ప్రజాసారస్వతం అనే శీర్షికను యీ చర్చలు జరుగుతాయి.

సారస్వత సమస్యలపై ప్రజల దృష్టిని కేంద్రీకరించే నిమిత్తం ఆధునిక రచయితల కృతులలో కొన్ని భాగాలు చర్చలు కొన్ని భాగాలు ఆకాశవాణి కేంద్రాలన్నీ ప్రసారంచేస్తాయి. దీనితోపాటు స్వప్న వాసవదత్త మాతృకా హిందీలో చేసిన అనుకృతికూడా ప్రసారం చేయబడుతుంది.

రాజ్యాంగంలో నిర్దేశింపబడిన వివిధ ప్రధాన భాషలలో రచనలు సాగించే సాహితీవేత్తలను ఒక్కొక్క భాషకు ముగ్గురు నలుగురు చొప్పున యీ గోష్ఠికి ఆహ్వానించడమౌతుంది. గోష్ఠిలో పాల్గొనే రచయితలలో కవులు, నాటక కర్తలు, నవలా రచయితలు వ్యాసకర్తలువిమర్శకులు మొదలైన వివిధ తరహాల వారు ఉన్నారు.

వ్యవసాయ సమాచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకుచెందిన ఆర్థిక, గణాంక శాఖ "భారత వ్యవసాయ వివరాల సంగ్రహ సమీక్ష" అనే గ్రంథపు ద్వితీయ ముద్రణను వెలువరించింది.

భారతదేశంలో వివిధ పంటల విస్తీర్ణం, ఉత్పత్తి, వ్యవసాయోత్పత్తుల ధరవరలు, రాబడి- వీటికి సంబంధించిన వివరాలన్నీ యీ గ్రంథములో చేర్చబడ్డాయి. ఆహార ధాన్యాలకు సంబంధించిన సమాచారాన్ని చేపత్రిక అరవ సంచికను కూడా యీశాఖ ప్రచురించింది.

ఆగుడు ఆత్మహత్య చేసుకొనకుడు.



క్రొత్త వయస్సు, క్రొత్త బలము అపేక్ష మీరు బ్రతుక గలందులకు ఆపివేయును.

మీరు ఈ నాడే (డాక్టర్ చోహాన్‌తో కలిసి బలము ఆరోగ్యము వయస్సు పొందుడు. (ముఖ్యమైన చికిత్సలు) అంటురోగము, కొరకుడు ఉబ్బసము, శుక్లనష్టము, ఇదియును గాక స్త్రీలయొక్క రహస్య రుగ్మత్తుల చికిత్సలును గ్యారంటిగా చేయబడును.

సమయములు ఉ॥ 8, రా॥ 8 వరకు.

కుల్దీప్ మెడికల్‌హాల్

నాంపల్లి చమన్, హైద్రాబాద్.

దుర్ముఖ సం॥ చైత్ర బు॥ విదియ
ఉ. 8-31 అమృతాది. రా. 2-16
ఉ. శే. వ. 6-23

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 ఏప్రిల్ 27 శుక్రవారము

కొన్ని వ్యవసాయ సమస్యలు

(3)

వ్యవసాయమునకు కావలసిన వస్తువుల యొక్క ధరలు బాగుగా పెరిగినట్లు

నిన్నటి సంపాదకీయములో తెలిపియున్నాము. అందువలన ధాన్యముల ధరలు హెచ్చినవని చెప్పినపుడు వాని ఉత్పత్తికి కావలసిన ఖర్చు బాగుగా పెరిగినట్లు మనము గుర్తించవలసియున్నది. బొలారమ్ చుట్టుప్రక్కలనున్న గ్రామాల వారు వ్యవసాయము కొరకు ఎలక్ట్రిసిటీని ఉపయోగించుచున్నారు. అయితే ప్రభుత్వమువారు యీ గ్రామాల రైతులకు వ్యవసాయముకొరకు ఇచ్చు ఎలక్ట్రిసిటీకి పట్టణాలలో సినిమాలలో యిచ్చు ఎలక్ట్రిసిటీ రేటుకన్న ఎక్కువ రేటును విధించుచున్నారని తెలియుచున్నది. ధాన్యాల ధరలు తగ్గవలెనన్న ఉద్దేశ్యం ఇందులో కనుపించుచున్నదా? భూస్వామ్య విధానమును అరికట్టుటకు అవలంబించిన విధానమా ఇది?

మరొక సంగతి గమనించవలసియున్నది. తిండిగింజలను పండించక, పొగాకు వంటి వ్యాపారవస్తువులను పండించుట వలన రైతుకు ఎక్కువ గిట్టుబాటగుచున్నది. తిండిగింజలు మరియు వ్యాపారపు పంటలు పండించు రైతులయొక్క ఆదాయముల లోని వ్యత్యాసమును కూడా మనము గమనించవలసియున్నది. ఆహార ధాన్యాల ధరల పెరుగుదలనుగూర్చి ఆందోళన చేయువారు వ్యాపారపు పంటల ధరలనుకూడా గమనించుట అవసరము.

ధరలయొక్క పెరుగుదల వల్ల మధ్యవర్తులు లాభపడుచున్నారు. కాని రైతులు లాభపడుటలేదను ఒక వాదము కలదు. ఇది కొంతవరకు సత్యము. అయితే ఇందుకొరకు మధ్యవర్తులను తొలగించు ఉపాయమును ఆలోచించవలసియున్నది. ఈ విషయమై ప్రభుత్వముకాని, మన నాయకులు గాని తగిన శ్రద్ధ తీసుకొన్నట్లు కనుపించదు. చేనేత వృత్తిగా కలవారికి చేయబడుచున్న సదుపాయములవంటి సదుపాయములు దేశమునకు వెన్నెముకయైన రైతుకు ఎంతవరకు చేయబడుచున్నవో మనమాలోచించవలసియున్నది. రైతులనుండి నేరుగా ధాన్యమును కొనుటలో మన దేశమున ఎటువంటి సదుపాయాలు గలవో మనము ఆలోచించవలసియున్నది. ధరలు తగ్గినంత మాత్రాన యీ మధ్యవర్తి మాయముకాగల పరిస్థితి మన దేశమున కలదా? ధరలు తగ్గినను, హెచ్చినను కమిషనుదారు తన కమిషనును యథావిధిగనే తీసుకొనగలడు. రైతులనుండి తిండిగింజలు కొనుటకు సహకార పద్ధతిని కొనుగోలు సంఘాలు ఏల స్థాపించగూడదు? ఇందుకొరకై మన దేశమున జరుగుచున్న కృషి యేమంత చెప్పదగినదిగాలేదు.

ఈ విధముగ వ్యవసాయమునకు సంబంధించిన కొన్ని ప్రత్యేక పరిస్థితులు, సమస్యలు కలవు. వానినన్నింటిని సమగ్రముగా మనము దృష్టియందు ఉంచుకుని ధరల పెరుగుదలను గూర్చి ఆలోచించవలసియున్నది. మన పల్లెటూళ్ళలోని రైతుల పరిస్థితులను గమనించినపుడు వ్యవసాయము వృత్తిగాగల సాధారణ రైతు ఏమంత మంచిపరిస్థితిలో లేడని స్పష్టము కాగలదు. రైతు యొక్క జీవనస్థాయి బాగుగా పెరగవలసియున్నది. రైతుకు సంతృప్తికరముగా జీవించు సౌకర్యము లభించవలసియున్నది. ఆర్థికముగా వ్యవసాయము ఆకర్షణీయమైన వృత్తి కావలసియున్నది. ఇట్లు జరిగినపుడే దేశమునకు సౌభాగ్యము సంప్రాప్తము కాగలదు. తిండికి, బట్టకు, వసతికి కష్టపడని పరిస్థితి మరియు ఇతర వృత్తులవారి సంతానమునకు లభించునట్టి సౌకర్యములు తన సంతానమునకుకూడ లభించు పరిస్థితి రైతుకు ఏర్పడినప్పుడే బహిరంగ సభలలో మన నాయకులు, పెద్దలు మీరు గ్రామాలకు వెళ్ళి అక్కడ నివాసము చేయవలసినదని యువకులకు చేయు హితబోధ సార్థకము కాగలదు. చీటికి మాటికి వ్యవసాయ వృత్తిపై విరుచుకుని పడుట అభ్యుదయ లక్షణము కాదు. ఇతర వృత్తుల వారికియున్న సౌకర్యాలు వ్యవసాయవృత్తిగల రైతుకు కూడా లభింపచేసినప్పుడే మన దేశమునకు నిజమైన అభ్యుదయము కలుగగలదు.

మిత్రులుగా నటిస్తూ మోసగించే ప్రజలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

కొందరు ప్రజలు మిత్రులుగా నటిస్తూయితరుల్ని ఎలా మోసగిస్తారో ప్రధాని నెహ్రూ నేడు వివరించారు.

రాజ్యసభలో అ ప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చలో జోక్యం కల్గించుకొని శ్రీ నెహ్రూ గత సంవత్సరాంతంలో నాగ జాతీయ కౌన్సిల్ అధినేత అస్సాం ప్రభుత్వానికి కొన్ని హామీలు, దృఢమైన వాగ్దానాలు చేశాడని, రాష్ట్ర ప్రభుత్వం అతని హామీలపై ఆధారపడుతుండగా, నాగ నాయకులు కల్లోలాలకు ఏర్పాట్లు చేశారని అన్నారు.

"మన విధానం మైత్రిని పెంపొందించడమే ఒకోసారి ఈ కార్యక్రమంలో మిత్రుడిగా నటిస్తూ శత్రువుఅయ్యేవాడు ఎదురౌతాడు" అని నెహ్రూ అన్నారు.

సమితి పర్యవేక్షకులు

లోకసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఏప్రిల్ 1వ తేదీన కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖవద్ద పర్యవేక్షణకు 34 గురు ఐక్యరాజ్యసమితి పరిశీలకులు నియోగింపబడ్డారనీ వీరి సంఖ్య సమయానుకూలంగా మారుతుంటుందనీ నేడు ప్రధాని నెహ్రూ లోకసభలో తెలిపారు.

వీరిలో 7 గురు ఆస్ట్రేలియాకు, 6గురు కెనడాకు, ముగ్గురు స్వీడన్‌కు మరో ముగ్గురు డెన్మార్కుకు చెందినవారు.

మరో ప్రశ్న కాయన జవాబిస్తూ 1955-56 లో ఇండియాను ముగ్గురువ్యక్తులు శరణాగతి కోరారనీ అందుకు ప్రభుత్వం అంగీకరించిందనీ తెలిపారు.

సమాచార శాఖామంత్రి డాక్టర్ కేస్కార్ ఒకప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వ ప్రణాళిక పూర్తిగాగానే యిప్పటికి 8 రాష్ట్రాల్లో ప్రణాళికోత్సవాలు జరిగాయనీ మిగిలిన రాష్ట్రాలుకూడా యీ ఉత్సవాలను నవంబరులోగా జరుపగలవని ఆశిస్తున్నామనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రణాళికోత్సవాలకు అన్ని విధాలైన ప్రచారంద్వారా సాయపడడమేగాని ఆర్థికసహాయం చేయలేదనికూడా ఆయన అన్నారు.

సీటో చర్చల తర్వాతనే ఆరు సరిహద్దు సంఘటనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

కరాచీలో సీటో సమావేశం జరిగిన తర్వాతనే పాకిస్థాన్ దళాలు భారతసరిహద్దుల్ని దాటివచ్చి ఆరు సార్లు దాడులు జరిపినాయని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదత్‌అలీఖాన్ తెలియజేశారు.

ఫిరోజ్‌పూర్ హెడ్‌వర్క్సునద్ద సంఘటనలోనే 4 గురు భారతసైనికులు మరణించగా, 21 మంది గాయపడినారని ఆయనన్నారు.

ఈసరిహద్దు సంఘటనలను అరికట్టడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నదన్న ప్రశ్నకు డిప్యూటీ మంత్రి శ్రీ కాందా విస్తృతమయిన సరిహద్దులెంబడి ఈ సంఘటనలను పూర్తిగా ఆపివేయలేదనీ అయినా ఈసంఘటనలు జరుగకుండా సాధ్యమయినంత అధికచర్యలు తీసుకుంటున్నామనీ ప్రధాని నెహ్రూ చెప్పిన విషయం జ్ఞప్తికి తెచ్చారు-

పోనీ సరిహద్దులలో నివసించే ప్రజలకు ఆయుధాలిస్తారా అన్న ప్రశ్నకు ఆయన ఆవిషయం తనకు తెలియదన్నారు.

(యు-పి-ఐ)

స్టాలిన్ తప్పులలో మరొకటి

మాస్కో, ఏప్రిల్ 26

జర్మనీతో రష్యాసాగించిన యుద్ధములో మొదట సోవియట్ దళాలు నష్టపడి వెనుకడుగు వేశాయంటే దానికి స్టాలిన్ కారణమని యిప్పుడు సోవియట్ రక్షణశాఖపత్రిక 'మిలిటరీ మెసెంజర్'లో ప్రకటించబడినది.

బుద్ధ పరినిర్వాణ జయంతి

రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

2500వ బుద్ధ పరినిర్వాణజయంతి సందర్భంగా మే 23వ తేదీన భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఉత్సవస్మారక చిహ్నానికి శ్రీకారంభోత్సవం జరుపుతారు.

మే 24న పరినిర్వాణ జయంతి జరుగుతుంది. ఆ రోజున భారతదేశమంతటా సెలవు ప్రకటించబడగలదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బుద్ధ పరినిర్వాణ జయంత్యుత్సవాలు జరుపడానికి అదే శాలివ్వబడుతాయి.

నేడీ సమాచారాన్ని రాజ్యసభలో విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె-ఎస్ శ్రీమాలి తెలియజరిచారు.

మే 24న రామలీలా గ్రౌండ్స్‌లో రాష్ట్రపతి అధ్యక్షతన జరిగే బహిరంగసభలో ప్రధాని, ఢిల్లీలోని బౌద్ధ రాజ్యాల రాయబారులు ప్రసంగిస్తారు. విదేశీయులకు రైల్వే కన్సెషన్లుకూడా ఇవ్వనున్నారు.

రాధా కుమార ముఖర్జీ ఇది బుద్ధ నిర్వాణోత్సవాలు కనుక జయంతి అనడానికి వీలులేదని సూచించారు-

శ్రీ మాలి యీ విషయం ఉత్సవ సంఘాధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణన్‌కు తెలుపుదామన్నారు-

దానిపై డా॥ రాధాకృష్ణన్ "నేనక్కడ ఉత్సవకమిటీ అధ్యక్షుడుగా లేను, అయినా 2500వ పరినిర్వాణ జయంతి అనవచ్చు" అన్నారు- (యు.పి.ఐ)

కమ్యూనిస్టుల వలె కాంగ్రెస్ వారు శుష్కవాగ్దానాలు చేయరు

చేయగలంతే చెబుతారని

కొప్పర్లసభలో శ్రీ జె. వి. వివరణ

కొప్పర్ల, ఏప్రిల్ 26

"గత ఎన్నికల్లో కమ్యూనిస్టులు ప్రజలకు లేనిపోని ఆశలుచూపి వాగ్దానాలుచేసి మోసగించారు. ప్రభుత్వ నిర్వహణలోని బాధ్యతలు కష్టనష్టాలు వారికితెలవు కాబట్టి ఎన్ని వాగ్దానాలయినా వారు చేయగలరు. కాంగ్రెస్‌వారు ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించజాలరు. తాము తీర్చగల విషయాలనే వారు ప్రజలముందుంచుతారు. పంచవర్ష ప్రణాళికలుగాని, పెద్ద పరిశ్రమలఏర్పాటుగాని, ఇరిగేషన్ ప్రాజెక్టులనిర్మాణంగానిభారతదేశాన్ని సంపత్సమృద్ధం కావించడానికే తలపెట్టబడ్డాయి. ఇవన్నీ అవగాహన కావాలంటే విద్య అవసరం. అందువల్ల మీరంతా పిల్లలను చదివించి విజ్ఞానుల్ని చేయండి- కాంగ్రెస్‌లో చేరి ప్రభుత్వాన్ని బలపరచండి" అని పి.సి.సి. అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు గారు కప్పెర్ల గ్రామంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ పేర్కొన్నారు.

శ్రీ నరసింగరావుగారు ఆదిలాబాద్‌నుండి యిక్కడికి శనివారం నాడు వచ్చారు. ఆదిలాబాద్‌లో ఆయనకు మున్సిపల్ కమిటీ గౌరవ పురస్సరంగా విందు నలిపింది.

కప్పెర్లలో డి.సి.సి. కార్యదర్శి శ్రీ కె. ఆశన్న పి-సి-సి- అధ్యక్షులను బహిరంగ సభలో పరిచయం చేశారు.

తన జిల్లా పర్యటన సందర్భంగా మరునాడు ఆదివారం శ్రీ నరసింగరావుగారు కుండలి గ్రామం వెళ్ళారు. అక్కడాయన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్మారక గ్రంథాలయ భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ భవన నిర్మాణంలో కొంతఖర్చు పి.సి.సి. వారు పటేల్ స్మారకనిధినుండి భరించారు. ఇందుకు భారత సేవక సమాజ కన్వీనర్ ఉత్తరు రాథోడ్ శ్రీ నరసింగరావు గారిని అభినందించారు. అనేక సంస్థలవారు శ్రీ జె.వి.ని పుష్పమాలాలంకృతుని కావించారు.

ఇక్కడ సభలో మాట్లాడుతూ శ్రీ జె.వి. సర్దార్‌పటేల్ కృషిని జ్ఞప్తికి తెచ్చారు. గ్రంథాలయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. విశాలమైనరోడ్లు, చక్కని ఆసుపత్రి, మాధ్యమిక పాఠశాల, ఆటస్థలం, లైబ్రరీలతో మండవి గ్రామాన్ని ఆదర్శ గ్రామం చేయడంలో పాటుబడిన శ్రీ బలిరాం పటేల్‌ను ఆయన ప్రశంసించారు. శ్రీ నరసింగరావుగారు జిల్లా పర్యటన ముగించుకొని 28 వ తేదీ ఉదయం హైద్రాబాద్ తిరిగి చేరుకుంటారు. (ఎ-ఎన్-ఎస్-)

పన్నాలాల్ లాహోటి మృతి

హైద్రాబాద్, ఏప్రిల్ 26

ప్రఖ్యాత వ్యాపారస్తుడు, ధార్మికుడునైన రాయ్ సాహెబ్ శ్రీ పన్నాలాల్ లాహోటీ యీ ఉదయం బేగంపేటలోని స్వగృహంలో 8-30 లకు స్వర్గస్థులయ్యారు.

ఆయన వయస్సు 56. ఉదరరోగంతో చాల కాలంనుండి బాధపడుతూ ఆయన ఇటీవలనే ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయనకు భార్య, ఒక కూతురు ఉన్నారు.

ఈ సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. (ఎ-ఎన్-ఎస్)

ఐ.ఎ.ఎస్. బోర్డు

మే 10 న నగరానికి రాక

హైద్రాబాద్, ఏప్రిల్ 26

హైద్రాబాద్‌ఉద్యోగస్తులనుండి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుకు తీసుకోవలసిన వారిని నిర్ణయించేందుకు ఐ.ఎ.ఎస్. బోర్డు మే 10 వ తేదీన హయిదరాబాద్ రానున్నది.

రాష్ట్రంలో 12 ఐ.ఎ.ఎస్. ఖాళీలున్నాయి. ఇవి ప్రొమోషనుల ద్వారా భర్తీకావాలి.

అంతేకాక ద్వితీయ ప్రణాళిక క్రింద కేంద్రానికి 410 మంది ఐఎఎస్. అధికారులుఅవసరం. వీరిలో 200 మంది ప్రొమోషనుల ద్వారా లభిస్తారని తెలుస్తున్నది.

కాందిశీకుల్లో నిరుద్యోగం

తొలగింపునకు 2 న్నర కోట్లతో స్కీములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కాందిశీకుల నిరుద్యోగ పరిస్థితిని తొలగించేందుకు 2.6 కోట్ల విలువగల 40 చిన్నరకం, మధ్యరకం పరిశ్రమల స్కీములు మంజూరైనట్లు నేడు లోకసభలో పునరావాసశాఖా మంత్రి మెహర్‌చంద్‌ఖన్నా తెలిపారు.

ఈ స్కీములవల్ల 11 వేల మంది కాందిశీకులకు జీవనోపాధి లభించగలదని ఆయన అన్నారు.

ఈ స్కీముల ప్రకారం కాందిశీక కేంద్రాలలో పరిశ్రమలు స్థాపించదలిచిన పారిశ్రామికులకు అనుమతి లభిస్తుంది. ఇలా తలపెట్టిన పారిశ్రామికులకు 7 నుండి 10 సంవత్సరాలవరకు అద్దెకట్టే పద్ధతిని ఫ్యాక్టరీ భవనం, పరిసర పారిశ్రామిక కేంద్రాలలోకన్న తక్కువ రేటుకు నీరు, విద్యుచ్ఛక్తి సప్లయిలు లభిస్తాయి. (యు-పి-ఐ)

బ్రిటన్-సైప్రస్ చర్చలు

మళ్ళీ ప్రతినిధివర్గం పంపబడాలని సూచన

ఏథెన్స్, ఏప్రిల్ 26

బ్రిటన్‌తో సైప్రస్ భవిష్యత్తును గురించి మళ్ళీ సంప్రదింపులు కొనసాగించేందుకు సైప్రస్ జాతీయవాదులు త్వరలో ఒక ప్రతినిధి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిన్న ఆశాభావాన్ని ప్రధాని కాన్‌స్టాన్టిన్ కారమాన్లిస్ నిన్న వెల్లడించాడు.

గ్రీకు పార్లమెంటులో కారమాన్లిస్ సైప్రస్ సమస్యపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటన్‌తో మళ్ళీ చర్చలు సాగించడానికి ఒక బాధ్యతా యుతమైన ప్రతినిధివర్గం లండన్‌కు పంపబడాలని సూచించాడు.

మార్చి 9 న సైప్రస్ జాతీయ నాయకుడు ఆర్చిబిషప్ మకరియోస్‌ను బ్రిటిష్ ప్రభుత్వం హిందూ మహాసముద్రంలోగల సెషెల్స్‌దీవులకు ద్వీపాంతరవాసం పంపడంతో బ్రిటన్-సైప్రస్ చర్చలు భగ్నమయ్యాయి. (యు. పి- ఐ)

మరిముగ్గురు ఎం-పిల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

నేడు మరి ముగ్గురు రాజ్యసభ సభ్యులు ప్రమాణ స్వీకారం కావించారు.

వారు: కైడి పావర్, (కాం, బొంబాయి), భాగీరథీ మహాపాత్రి (కాం, ఒరిస్సా), డా॥ జాకిర్ హుస్సేన్ (రాష్ట్రపతి నామినేషన్).

'రీడర్స్ డైజెస్టు'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఇండియాలో ఆడ్వర్‌టైజ్‌మెంట్లు తీసుకోడానికి అనుమతింపబడిన ఒకే ఒక విదేశీ పత్రిక 'రీడర్స్ డైజెస్టు' అనిన్న లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ బి-ఆర్ భగత్ తెలిపారు.

సంగీతకచ్చేరి

హైదరాబాద్, ఏప్రిల్ 26

హైదరాబాదు సంగీత నృత్య పాఠశాలలో మంగళవారం నాడు సంగీతకచేరీ జరుపబడింది. పద్మశ్రీ యజ్ఞమూఖాన్ సంగీతం వినిపించారు. సభకు అజీజ్ అహ్మద్‌ఖాన్, చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్ళై, పి వీరయ్యోదరి, బాబూరావు, జకియుద్దీన్ మున్నగువారు హాజరయ్యారు.

జాతీయ గీతం

ఆలాపనకు సూచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

ఒక ప్రభుత్వ ప్రకటనలో ఇలా తెలుపబడుతున్నది:

జాతీయగీతాన్ని 45సెకన్లు కన్న ఎక్కువ సేపు లేదా ఒకనిముషంకన్న ఎక్కువసేపు ఆలపించ కూడదు. గీతం ఆలపించబడే సందర్భంలో కదలకుండా నిలబడి తద్వారా తమకు గల గౌరవాన్ని వ్యక్తపరచాలి. ఆలిండియా రేడియోచే సాధారణంగా ఆలపించబడే "జనగణమన" అధికారయుక్తమైన గీతం ప్రత్యేక సందర్భాలలోనే తప్ప ఇతరత్రా జాతీయ గీతాన్ని ఆలపించరాదు. సినిమా హాళ్ళలో ప్రతి ప్రదర్శనం తర్వాత జాతీయగీతం ఆలపించడం భావ్యంకాదు. సినిమా ప్రదర్శన అనంతరం జాతీయపతాకాన్ని తెర పై చూపవచ్చు. ప్రత్యేక దినములు, సందర్భాలలోనే తప్ప విడిగా జాతీయ గీతం ఆలపించ గూడదు."

చిన్నరకం పరిశ్రమల సర్వీస్ వ్యవస్థ

ఈ యేడు హయిద్రాబాదులో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఈ యేడాది చిన్నరకం పరిశ్రమల సర్వీస్‌వ్యవస్థ ఒకటి హైదరాబాద్‌లో స్థాపించబడనున్నదని లోకసభలో పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో తెలియజేశారు.

ద్వితీయ ప్రణాళికా వ్యవధిలో ఇటువంటి చిన్నరకం పరిశ్రమల సర్వీస్ వ్యవస్థలు రాష్ట్రాని కొకటి చొప్పున ఏర్పాటవుతాయని ఆయన అన్నారు.

ఈ యేడాదిలోనే హయిదరాబాద్‌తోపాటు రాజకోట, లూధియానా, పాట్నా, త్రివేంద్రంలలో యీ వ్యవస్థలు ఏర్పాటవుతాయట. వీటికిచెందిన చిన్నయూనిట్లు మాత్రం అలహాబాద్, పిల్లాంగ్, కటక్, ఇందోర్, బెంగుళూరులలో ఏర్పాటు చేస్తారట.

(యు. పి. ఐ)

అమెరికాకు నేపాల్ విద్యార్థులు

న్యూక్లియర్ సైన్స్ అధ్యయనానికి

ఖాట్మండ్, ఏప్రిల్ 26

నేపాల్‌లో పంటల అభివృద్ధికి ప్రయోగించడానికి వీలుగా న్యూక్లియర్ సైన్సును అధ్యయనం చేయడానికి గాను నేపాల్ నుండి అమెరికాకు విద్యార్థులు పంపబడగలరని అధికారికంగా వెల్లడించబడింది.

ఈ విషయమై నేపాల్ ప్రభుత్వంతో న్యూక్లియర్ సైన్స్ కమిటి సభ్యుడు ఎస్. హెచ్. భాఖిల్ ఉన్నతస్థాయి చర్చలుజరిపి నిన్న ఫిలిప్పీన్స్‌కు వెళ్ళాడు. నేపాల్ ప్రధాని, విదేశాంగ మంత్రులతో ఆతడు 40 నిముషాలు మాట్లాడాడు.

10మంది సభ్యులుగల న్యూక్లియర్ సైన్స్‌కమిటీ కొలంబో పథకరాజ్యాలలో పర్యటిస్తున్నది. వీరు ఆసియా అవసరాలకు అనుగుణమైన పంటల అభివృద్ధికి న్యూక్లియర్ సైన్సు విధానాలు ఎంతవరకూ సాధ్యమో ఆయా రాజ్యాలకు ఎంతవరకు అవసరమో పరిశీలిస్తున్నారు.

అక్రమ కొలతలు, తూనికలు

హైద్రాబాద్, ఏప్రిల్ 26

తూనికలు, కొలతల శాఖ వారు 1955 లో 275 కేసుల్ని పట్టుకున్నారు. 113 కేసులు శిక్షారూపంగా పరిష్కరింపబడ్డాయి. ఈ శాఖ 4 వేల రూపాయలు జుర్మానాలుగా వసూలు చేసింది.

ఆదిహిందూ బాలికల ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ దినోత్సవం

ఏప్రిల్ 25 వ తేదీన జరిగిన సందర్భంలో శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మ విద్యార్థినులకు బహుమతులందజేశారు. వినోద ప్రదర్శనంకూడా నిర్వహింపబడింది.

మల్కాపూర్ చెరువు

క్షీణదశవల్ల పంటలకు నష్టస్థితి

నంగారెడ్డి, ఏప్రిల్ 26

నంగారెడ్డి తాలూకాలో నుండు చెరువులంతటిలో తలాబే మల్కాపూరు చాలాపెద్దది ప్రసిద్ధమైనది. ఈ చెరువు నీటి పారకము ద్వారా పండ్రెండు గ్రామములలో నుండు వందల కొలది యెకరముల మాగాణి వరిపంట రెండు పర్యాయములు అనగా ఆరి, తాబీ పండుచుండెడిది. నీటి సరఫరా శాఖవారి నిర్లక్ష్యముచే దినదినము ఆ చెరువు క్షీణదశలోకి వచ్చి దాని నీటి పారకము క్రిందిమాగాణి భూములు కొన్ని దున్నకమరికొన్ని గ్రామములలో మెరకపంటక్రిందమారి ఆర్థికాభివృద్ధికి ఒక గొడ్డలిపెట్టయినది. ఈ సంవత్సరము యీచెరువు నీటి పారకము క్రింద నాలుగు గ్రామము లందు వేసంగి మాగాణి(తాబీ)పంట మూచి వరి పూచి కాచే సమయమందు నీరు చెరువునుండి సమముగా పారనందున పచ్చని పంట యెండి పోయినది. నంగారెడ్డిలో రమారమి 30 ఎకరములు రాజనుపేటలో 40 ఎకరములు చింతలపల్లి 30 ఎకరములు, కలవగూరు గ్రామములో రమారమి 100 ఎకరములవరకు ఇట్లు కనీసము 200 ఎకరములు పాడయినది. నంగారెడ్డి తహసీలుదారు చాలా ప్రయత్నించినారు గాని చెరువు తూము కాలువల మరమ్మత్తులు జరుగలేదు. ఈ సంవత్సరము పునాస పంట పూర్తిగా పాడైనది. రబ్బీపంట నామమాత్రమునకు పండినది. ఒక ఎకరమునకు కనీసము 240 సేర్ల పండే పంట 40 సేర్లు మాత్రము పండినది. ప్రతి ఒక ఎకరమునకు రూ 10వన్నుక్రింద ప్రభుత్వము నష్టపరిహారయే గాక వ్యవసాయ కూలీలు ప్రజల కెంత నష్టము కలిగినదో ఆలోచించతగినది. పంట పండనప్పుడు ధరలు పెరుగుటకద్దు కొని తిని బ్రతికే బీద ప్రజలు యెంతకన్ని అధిక ధరలు పెట్టి కొని తినగలరు? ఉద్యోగులు నిర్లక్ష్య వైఖరులవలననేయని వేళ చెప్పనక్కర లేకబోయినది. ఈ చెరువు నీటి పారకము క్రిందుండు 12 గ్రామములలో 3 గ్రామములందుండు 3గురు భూస్వాములు ఎస్-ఇ-ఎస్- కమిటి మెంబర్లుగా యున్నారు. వీరిలో యింకా 9 మెంబర్లను చేర్చి ఒక నలహాకమిటీ యేర్పరచి ఇకముందు నీటి సరఫరాచేసిన యిటువంటికొరత జరుగనేరదని సూచింపబడుతున్నది. ప్రభుత్వము తగు శ్రద్ధ వహించునని ప్రజలాసించుచున్నారు. (యూ.పి)

విద్యానగర్‌లో శ్రీరామ నవమి ఉత్సవాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 26

విద్యానగరులో శ్రీరామ భక్త జన సభ ఆధ్వర్యమున శ్రీరామనవమి నాడు మధ్యాహ్నం శ్రీ ఎస్. శ్రీరామమూర్తిగారు శ్రీసీతారామ కళ్యాణము జరిపిరి. ఆరాత్రి ఒక్కడపల్లి బృందము వారిచే భగవద్గీత బుర్రకథ శ్రీ పడ్లమాని సూర్యనారాయణగారి ఆధ్వర్యమున జరిగినది. ఏప్రిలు 20 వ తేదీ నాడు రాత్రి భద్రాచలం అండ్ పార్టీవారు భరతనాట్యం ప్రదర్శించిరి. దానికి శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు అధ్యక్షత వహించారు. ఏప్రిలు 21 వ తేదీనాడు సాయంకాలం విద్యానగర్ బాల బాలికలు "బూరెల మూకుడు" అను నాటిక ప్రదర్శించిరి. అదేరోజున శ్రీ నరసింహ భాగవతార్ గారిచే శ్రీ సీతారామ కళ్యాణము హరికథా కాలక్షేపము జరుపబడెను ఏప్రిలు 22 వ తేదీన ఆర్. టి. డి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రాథమిక పాఠశాల బాలికలచే నృత్య ప్రదర్శనం జరిగినది. దానికి శ్రీ ఎస్. పూర్ణచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. అదేరోజున కాకినాడ వాస్తవ్యులు "సంగీతసుధానిధి" శ్రీ పేరిబ్బాబ్బాగారి సంగీతకచేరి జరిగినది. ఏప్రిలు 23 వ తేదీన కుమారి బి. లలితఅండ్ పార్టీ వారిచే భరతనాట్యం ప్రదర్శింపబడెను; ఆరో

అమ్మా నీకు తెలిసియుండ లేదా?

ఉచితము

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, హైదరాబాద్-(దక్కన్).



రోగిష్ఠులకు శుభ వార్త.

(హామ్‌దర్ద్ తిబ్బీ బోర్డు)

ఇతర చికిత్సల వల్ల లాభము పొందని నిరాశా రోగిష్ఠులు, మా హామ్‌దర్ద్ బోర్డుకు వచ్చి పరీక్షించుకొనుడు. మేము అనేక రోగుల సలహానునుసరించి మా బోర్డు ద్వారా పరీక్షించుకొను ఏర్పాటు చేసినాము. ఈ బోర్డు వారమునకొక తూరి ప్రతి శనివారము ఉ॥ 9 నుండి డి 1 గం॥ వరకు ఉచితముగా రోగుల పరీక్ష చేసి సలహా ఇవ్వగలదు.

ఏజన్సీ హామ్‌దర్ద్ దవాఖానా ఢిల్లీ.

త్రూప్ బజార్, మోజంజాహీ మార్కెటు వద్ద
హైదరాబాద్ (దక్షిణ)

నిజాం సుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.

టెండరు నోటీసు

సుమారు 2,000 కడపా తట్టీలను సప్లయి చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఈ తట్టీలు 6' 9' 7'X10' మరియు 8'X12' సైజులలో ఉండవలెను. మరియు సైజు ప్రకారము ప్రతి 3' నుండి 1' వరకున్నూ మరియు అన్ని మూలలయందున్నూ, వెడుళ్ళలో బిగించవలెను. సప్లయిలు శక్కర్‌నగర్ వద్ద మా కర్మాగారమందు 20-5-1956 తేదీ లోపల అందచేయవలెను. టెండర్లు నమోనాలతోసహా మా కార్యాలయమునకు 30-4-1956 తేదీన గాని లేక అంతకు ముందు గాని అందచేయవలెను.

పూర్తి టెండరు గాని లేక అందులో కొంత భాగము గాని కారణములు చెప్పకుండా అంగీకరించే హక్కు లేక నిరాకరించే హక్కు మాలో ఉంచుకొని ఉత్తర ప్రత్యుత్తరముల వల్ల ఈ విషయమును ముగించుతాము.

ఆబిడ్ రోడ్ హైదరాబాద్. } సం॥ X X X పర్చేజ్ శాఖ.

మన దేశంలో స్వర్ణ సౌభాగ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఇండియా భూగర్భ పరిశోధన శాఖవారు ప్రచురించిన భారతీయ ఖనిజాలు అనే పత్రిక కొత్త సంచిక లో పడ్డ ఒక వ్యాసాన్ని బట్టి 1954 లో ఇండియాలో 2,39,165 ఔన్సుల బంగారం ఉత్పత్తి అయిందనీ ఇందు లో 2,20,622 ఔన్సుల బంగారం ఒక మైసూరు బంగారు గనులనుంచే లభించిందనీ వివరించబడింది. ఇది గాక హైదరాబాదులో మరొకగని ఉంది. దీని పేరు హట్టి బంగారుగని పైబెట్టిన సంవత్సరంలో యిక్కడ 18,616 ఔన్సుల బంగారం మాత్రమే ఉత్పత్తి అయింది. మైసూరు రాష్ట్రంలోని ముఖ్యమైన బంగారు గని పాంతంలో సుమారు అయిదు మైళ్ల పొడవున 3 అడుగులకెక్కువున్న బంగారు ఖనిజం పొర వ్యాపించి ఉంది. మైసూరు, నందీదుర్గ్, కోలారు గాము, ఛాంపియన్ రీఫ్ అనేనాలుగు స్థలాలలో బంగారు గనులున్నాయి. ఈ పాంతంలో ప్రస్తుతం తొమ్మిది వేల అడుగుల లోతువరకు తవ్వకం జరిగింది. బొంబాయిలోని ధార్వార్ జిల్లా, నుద్రాసులోని సైనాడ్, అనంతపూర్ జిల్లాలలోకూడా బంగారు ఖనిజం పొరలుఉన్నాయని తెలుస్తున్నది.

అస్సాం, బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తూర్పు పంజాబు, ఉత్తర ప్రదేశ్, కాశ్మీర్ పశ్చిమ బెంగాలులలోకూడా నదీ ప్రవాహాలలో దొరికే ఇసుకలో కొంతబంగారంకలిసి ఉంటుంది. వైజ్ఞానిక శ్రీ బి-కె భటర్జీ అనే భూగర్భ పరిశోధనశాఖ అధికారి వ్రాశాడు.

విశాఖపట్నంలో సముద్రతీరాన ఉన్న ఇసుకలో మొనాజైట్, ఇల్మెనైట్ మాగ్నటైట్, మొదలైన ఖనిజాలు దొరుకుతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయ జియోఫిజిక్సుశాఖకు చెందిన శ్రీ సర్వశ్రీ బి ఎస్-రావ్ శ్రీ ఎ-ఎల్,ఎస్ భీమశంకరం వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొనబడింది. ఈ సమూనాల అయస్కాంత శక్తిని గురించికూడా యీ వ్యాసంలో వివరించబడ్డాయి.

సంగ్రోలీ బొగ్గుగని పాంతంలో యింకా పరిశోధనలు ప్రయోగాలు జరపాలని శ్రీ ఎఫ్. అహ్మద్ తమ వ్యాసంలో సూచించారు. 1955 మార్చిలో టోకియోలో ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ తాలూకు పారిశ్రామిక వాణిజ్యసంఘం ఏడవ సమావేశంలో జరిగిన చర్చలసారాంశంకూడా మరొక వ్యాసంలో వివరించబడింది.

గాడ్గిల్ భార్యఅరెస్టు

పూనాలో సంయుక్త మహారాష్ట్ర సత్యాగ్రహం

పూనా, ఏప్రిల్ 26

ప్రముఖ మహారాష్ట్ర నాయకుడు కేంద్రమంత్రియగు శ్రీ ఎస్-వి. గాడ్గిల్ భార్య డా॥ అనసూయాబాయి గాడ్గిల్‌తోపాటు మరి 9గురు మహిళలు ఈ ఉదయం 144 సెక్షన్ ను ఉల్లంఘించినందుకు సంయుక్తమహారాష్ట్ర సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు అరెస్టు చేయబడినారు. ఇప్పటికిసత్యాగ్రహం జరిపి అరెస్టు అయిన మహిళ జిల్లు ఇది అయిదవది.

'షట్‌ప్' పదం

పార్లమెంటరీ మర్యాదాను గుణమైన దేనిని లోకసభలో రూలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

'నోరుముయ్య' (షట్‌ప్) అనడం పార్లమెంటరీ మర్యాదకు అనుగుణమైనదేనని లోకసభలో స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్ రూలింగ్ ఇచ్చారు.

డా॥ సత్యనారాయణ సిన్హా ఎస్. ఆర్. బిల్లుపై ప్రసంగిస్తుండగా పలువురు సభ్యులు మధ్యలో అడ్డం వచ్చారు. శ్రీ సిన్హా డా॥ సురేష్ చంద్రను మాంసలిస్తూ షట్‌ప్ అన్నారు. అప్పుడు సురేష్ చంద్ర లేచి ఒక పాయింటాఫ్ ఆర్డర్ లేవ్చి సిన్హా తానాడిన మాటను ఉపసంహరించుకోవాలని కోరారు.

దానికి స్పీకర్ ఒక సభ్యుడు ప్రసంగిస్తున్నప్పుడు మరో సభ్యుడు అడ్డుతగలడం సరికాదు కాబట్టి శ్రీ సిన్హా షట్‌ప్ అని సక్రమంగానే అన్నారని రూలింగ్ ఇచ్చారు.

(యు. పి. ఐ.)

కాశీలో శరణార్థులు

కలకత్తా, ఏప్రిల్ 23

తూర్పు పాకిస్థాన్‌నుండి వచ్చిన అచార పరాయణులు, వృద్ధులు, అవిటివారు అయిన శరణార్థులకు కాశీ పుణ్యక్షేత్రంలో మరొక నివాస మందిరం ఏర్పాటు చేయబడుతున్నది.

ఒరిస్సాలో, పూరీలో ఇట్టి శరణాలయం ఒకటి పునరుద్ధరణ శాఖవారిచే ఇదివరకే నెలకొల్పబడింది.

గంగాతీరాన దుర్గాకుండ్ వద్ద ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక భవంతిని కొంతస్థలాన్ని కొంటున్నది, పునరుద్ధరణ శాఖవారు నిన్న దీని నిమిత్తం 95000 రూపాయల ప్రారంభ వ్యయం క్రింద మంజూరు చేశారు. పరిసరాలను బాగుచేసిన అనంతరం తమ జీవిత సంధ్యను ధ్యాన తత్పరులై గడపవలసిన శరణార్థుల నిమిత్తం యిక్కడ ఒక పూజా మందిరం కూడా నెలకొల్పబడుతుంది.

పశ్చిమ బెంగాలుకు చెందిన ప్రముఖ సాంఘిక సేవకులనేకమంది ఇటీవల కలకత్తాలో ఒక సమావేశం సందర్భంలో పునరుద్ధరణ శాఖామంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నాను కలుసుకొని పుణ్యక్షేత్రాలలో ఇట్టి నివాస గృహాలను నెలకొల్పవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పాక్-ఆఫ్ఘన్ ఉన్నతస్థాయి చర్చలు

కరాచీ, ఏప్రిల్ 26

పాకిస్థాన్ అధ్యక్షుడు, ఆఫ్ఘనిస్థాన్ రాజులమధ్య సమాలోచనలు ఏర్పాటయినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలిపాడు.

ఈ సమాలోచనలకు అన్నిఏర్పాట్లు జరిగాయి కాని అతడు ఎప్పుడు ఎక్కడ జరుగుతాయో చెప్పలేదు.

ఈ రెండు పొరుగు రాజ్యాల మధ్య సమాలోచనలు చాల ప్రాముఖ్యం చెందిన విషయాలకు సంబంధించి ఉంటాయని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

(యు. పి. ఐ.)

శ్రీమతి కృపలానీ ఎన్నిక రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఢిల్లీ రాష్ట్ర ఎన్నికలట్రిబ్యునల్ నేడు న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజక వర్గంనుండి లోకసభకు ఎన్నుకోబడిన శ్రీమతి సుచేతాకృపలానీ ఎన్నికనురద్దు చేసింది.

1951 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థినిగా పోటీ చేసిన శ్రీమతి మన్‌మోహిని సెహగల్ ఈ ఎన్నికను సవాలు చేసింది-

శ్రీమతి కృపలానీ పంపిన ఎన్నికల ఖర్చు నివేదిక తప్పనీ, ఎన్నికల పనికి నియమాల ప్రకారం ఆరుగురికి అనుమతి యివ్వగా అంతకు మించి ఆమె నియోగించినదనీ ట్రిబ్యూనల్ ఎన్నిక రద్దుకు కారణాలు పేర్కొన్నది-

అమెరికా సహాయం

సిలోన్ ప్రధాని దృఢం

కొలంబో, ఏప్రిల్ 26

సిలోన్ ప్రధాని సాలొమన్ భండారు నాయకే సన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా సహాయాన్ని గురించి తాను ఆలోచిస్తానని దానికి విధమైన రాజకీయ బంధనాలూ ఉండలేవని తెలియబరిచాడు. కొలంబో ప్రభుత్వం క్రింద ఇండియా ఏ విధంగా అమెరికా సహాయం పొందుతున్నదో అదేవిధంగా అమెరికా సహాయం పొందడానికి సిలోన్ అంగీకరించగలదనికూడా అన్నారు.

ఆస్ట్రేలియాలో తక్షణమే యుద్ధ విరమణ జరుపవలసిందనీ, తర్వాత నే సమాలోచనలు జరుపుకోవచ్చునని తాను ఫ్రాన్సుకు సూచిస్తానని కూడా భండారు నాయకే అన్నారు.

1953 జూలైనుండి మెథాడిస్టు బాయ్స్ హైస్కూలు బహుమతి పొందిన సాధక పాఠశాలగా మార్చబడుతుంది.

బ్రిటిష్-రష్యాల మధ్య వ్యాపార అభివృద్ధి

ఉభయదేశాల నాయకుల మధ్య చర్చలలో అంగీకారానికి వచ్చిన వైనం

లండన్, ఏప్రిల్ 26

సోవియట్, బ్రిటిష్ నాయకుల శిఖరాగ్రచర్చలు ఉభయదేశాలమధ్య కొంతవరకు వ్యాపారాన్ని అభివృద్ధిపరిచే విషయంలో ఒప్పందాన్ని కుదిర్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సోవియట్-బ్రిటన్ రాజకీయ సంబంధాలఅభివృద్ధికి ప్రధానదర్శకంగా ఉభయదేశాలమధ్య వ్యాపారాభివృద్ధి అవసరమని బుల్గానిన్, క్రుశ్చేవులు నొక్కివక్కాణించారు.

కాని ఈప్రశ్నలు రెండూవేరు కారాదని బ్రిటిష్ ప్రధాని ఈడెన్ తదితర బ్రిటిష్ అధినేతలు భావిస్తున్నారు.

బ్రిటిష్, సోవియట్ నాయకులు నేడు తమచర్చల్ని పొడిగించుకొని నిన్నమధ్యాహ్నం తిరిగినమూడేళ్లమైనారు.

నిన్న ఉదయం జరిగిన సమావేశం అనంతరం చివరిది కావలసివుంది. ఐతే మధ్యాహ్నం తిరిగి మరో సమావేశంజరిగింది. బుల్గానిన్ క్రుశ్చేవ్, బ్రిటిష్ ప్రధాని ఈడెన్, బ్రిటిష్ ప్రభుత్వ అధికారులు యిందుపాల్గొన్నారు.

అయితే సోవియట్ నాయకుల బ్రిటన్ పర్యటన గమనం పొడిగించబడకపోవటం. వారు శుక్రవారం 11 గంటలకు లండన్‌నుండి మాస్కోకు బయలుదేరవలసి వుంది. ఉభయదేశాల నాయకులచర్చల తాలూకు పత్రికాప్రకటన గురువారంరాత్రి వెలువడుతుందని విదేశాంగశాఖ కార్యాలయం వెల్లడించినది. ఐతే శుక్రవారంఉదయం తామలండన్ నుండి బయలుదేరేముందు దాన్ని విడుదలచేయడం మంచిదని సోవియట్ నాయకులు భావిస్తున్నారట. శుక్రవారం ఉదయం బుల్గానిన్ క్రుశ్చేవ్‌లు పత్రికాప్రతినిధుల సమావేశంజరుపుతారు.

బొంబాయికు జూకంగారూలు

బొంబాయి, ఏప్రిల్ 26

బొంబాయి జూకు ఆస్ట్రేలియా నుండి రెండు పెద్దకంగారూలు రానున్నాయి. బొంబాయి నుండి ఆస్ట్రేలియాకు 20 కోతులు పంపబడ్డాయి.

రుచికరమైనవి పుష్టినిచ్చునవి

అన్ని విధములైన విందులకు వాడండి

బి. కె. బిస్కట్లు

గ్లూకోస్, సాల్టా, మిలో మరియు వెన్న బిస్కట్లు

అఖిలభారత ప్రదర్శనములో బహుమానము పొందినది.

ఏజంట్లు మరియు స్టాకిస్టులు ప్రతిచోట కావలెను.

బి. కృష్ణ బిస్కట్ వర్క్స్

ముషీరాబాద్, హైద్రాబాద్.

వివాహాలు మొదలైన శుభ కార్యములకొరకు రంగురంగుల నూతన వస్త్రాలను కొని ఆనందించండి

బనారస్, బెంగుళూరు, కంచి, పెద్దాపురం- క్రేప్, జార్జెట్ చీరెలు, కన్నులు మరియు గుంటూరు, గద్వాల, వెంకటగిరి, సేలం, మధుర, కోయంబత్తూరు, ఇత్యాది గ్రామాదుల చీరెలు, మిల్లు, బిన్నీ, పులన్, కోటింగ్ షర్టింగ్‌ల రకాలు.

నరసమైన ధరలపై విక్రయించబడును. దయచేసి ఒకసారి సందర్శించ ప్రార్థన.

ఇట్లు

నీలకంఠ్ నరసింలు

బట్టల వర్తకులు, కోఠివద్ద, సుల్తాన్ బజార్,

A. A

ఘనతకు ప్రపంచమంతటిలో రెండవది.

(101) గరుర్వాట్లు కలించే ఫీట్లు.

కమల సర్కస్

త్వరలో వచ్చుచున్నది

ఎగ్జిబిషన్ గ్రౌండ్సు

(SABA) ముఖరంజాహీరోడ్, హైద్రాబాద్.

4వ మహత్తర వారం

యం. యస్. గిటివారి

'మహాసతి సావిత్రి'

శా॥ నిరూపరాయ్, మహిపాల్, ఉమాకాంత్, అంజలీదేవి, యస్. యన్. త్రిపాఠి.

ప్రభాత్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్.

(Trupix) ఫిలిమ్ పార్లీజ్.

నేడే సా॥ 3-30 గం॥ ఆల్ ఇండియా ప్రిమియర్ వారి గొప్ప విడుదల.

సంగీత సాహిత్యములు, లయ, ఆశ్చర్యము ఉల్లాసముతో కూడిన చిత్రం.

హిమాచల్ ఫిల్మ్స్ వారి 'లల్‌కార్'



తారలు:- నిరూపరాయ్- మహీపాల్- రాంసింగ్- కృష్ణకుమారి- రాధాకృష్ణ దర్శకత్వం:- నానుభాయ్ వకీల్
పాటలు:- ప్రదీప్. సైబాక్:- జుతికారాయ్

ఒకే పర్యాయము:-

ప్యాలెస్ హైద్రాబాదు. | కమల్ హైద్రాబాదు. | ప్యారమౌంట్ సికింద్రాబాదు.

Trupix — మహేశ్వరి పిక్చర్స్, రిలీజ్.



'ఏ' గ్రేడ్ కోల్ సైట్.

కుటుంబములకు మరియు కర్మాగారములకు తగియున్నది

వి. జి. రు. 1- 0-0 కు 9 సేర్లు:

,, యిటు)

,, 5-14-0 ,, 56 ,, (హండ్రడ్వెయిటు)

ప్రతిచోట దొరుకును.

Saba

3 వ గొప్పవారం.

మానవకోటికి విశ్వాసము ముఖ్యమైనది.

నవకళ నికేతన్ వారి

"దసర"

తారలు - నిరూపరాయ్, రూప్‌కుమార్, గోప్,

జాగిర్‌దార్ గజానన్, యస్. యస్. త్రిపాఠి,

రాయల్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3 30, 6-30 మరియు 9-30 గం॥

Cima

8 వ మహత్తర వారము.

నరసు స్టూడియోస్

'భలేరాముడు

(తెలుగు)

డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య.

తారలు:- * నాగేశ్వరరావు * సావిత్రి ♦ రేలంగి ♦ సి. ఎస్. ఆర్. ♦ చలం ♦ గిరిజ ♦ గుమ్మడి ♦ సీత మున్నగు వారు.

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మార్కండేయ వరంగల్.

3 వ వారం సిటీ టాకీస్ రాయ్‌చూర్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥

Cima రాజశ్రీ రిలీజ్.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శనివారం, ఏప్రిల్ 28

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 ఎస్-రామకృష్ణయ్యర్ 7 45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 జకీర్ అలీ: ఘజల్, 8-45 ఎస్-ఎస్-శే- రావు: భజన్, 9-00 ప్రసార సమాప్తి:

మ॥ 12-30 రాగరంజన్ (రికా) 12-50 మ-వా, 1-00 ఎస్- పద్మ, ఎస్- రాజకుమారి, 1-30 వాద్యసంగీతం (రికా), 1-50 తె-వా, 2-00 వ్రసారసమాప్తి-

సా॥ 5-30 సి- రామకృష్ణశర్మ: గీతావళి, 5-45 యస్- రామకృష్ణయ్యర్, 6-00 కన్నడ కార్యక్రమం, 6-30 లలితగీతాలు (రికా), 6-40 స్థానికప్రకటనలు, 6-45 గ్రామసీమ పశుసంరక్షణ విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు, గీతావళి: ఎమ్- రామచంద్ర మూర్తి, 7-00 తె-వా, 7-30 గ్రామసీమ ప్రగతినివేదిక గీతావళి: ఎం. రామచంద్రమూర్తి, వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 గీత్: జ-ఎస్- జనార్దన్, 8-00 గోండుల నీతి నియమాలు: పి. సేతుమాధవరావు, 8-15 ఎస్-ఎస్-శే- రావు: భజన్, 8-30 వార్తా సమీక్ష ఢిల్లీ నుండి రిలే), 8-40 జకీర్ అలీ: ఘజల్ 8-45 జ ఎస్- జనార్దన్: గీత్, 9 00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) శా స్త్రీయ సంగీతము లక్ష్మీబాయి కేల్కార్ నిఖిల్ బెనర్జీ సితార్, 11-00 ప్రసారసమాప్తి

వాణిజ్య వ్యాపారము

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఎజంట్

టెలిఫోన్ నం. 4941

(కల్దారు రోడ్లు)

హైద్రాబాద్ 25.4-1956

120 కేజీల వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం కొ॥	48-0-0	49-0-0
దొడ్డుబియ్యం పొ॥	51-0-0	52-0-0
సంబర్లు కొ॥	49-0-0	51-0-0
సంబర్లు పొ॥		
సాంబర్లు కొ॥	55-0-0	57-0-0
సాంబర్లు పొ॥	64-0-0	65-0-0
నూకలు	35-0-0	39-0-0
వరంగల్ సాం॥ కొ॥	57-0-0	59-0-0
వరంగల్ సాం॥ పొ॥	68-0-0	70-0-0
కందులు పెద్దవి	41-3-0	43-0-0
కందులు చిన్నవి	37-0-0	38 8-0
మినుములు	55-1-0	58-0-0
లంకలు		
సెనగలు		37-12-0
బెల్లం	32-0-0	35-0-0
తెల్లజొన్నలు	40-0-0	45-0-0
పచ్చజొన్నలు	31-8-0	33-8-0
మిరపకాయలు	180-0-0	245-0-0
దొడ్డుమిర్చి	145-0-0	175-0-0
పసుపు	110-0-0	123-0-0
పెసర్లు	40-2-0	43-0-0
ఉల్లిగడ్డ కొత్తది	9-0-0	11-0-0
చింతపండు కొ॥	38-0-0	44-0-0
కుసుములు	45-0-0	46-8-0
తెల్లనువ్వులు	80-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥ (నం॥ 1 3)		87-8-0
బోధన శక్కర (నం॥ 1 3)		90-0-0
ఆముదాలు	55-0-0	55-12-0
పెద్దకందిపప్పు		53-0-0
చిన్నకందిపప్పు		47-0-0
శనగపప్పు		46-0-0
పెసరపప్పు	63-0-0	65-0-0
మినుపపప్పు		85-0-0
లంకపిండి		41-0-0
ధనియాలు	75-0-0	80-10-0
అవాలు నన్నవి		91-11-0
అవాలు దొడ్డువి		82-8-0
12 కేజీల మణుము		
అల్లం	7-0-0	7-8-0

గ్రామవార్తలు

పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

ఛాగల్లు, ఏప్రిల్ 26

సర్దార్ పటేల్ స్మారక పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమము 22వ తేదీ నాడు శ్రీ బి. కేశవరెడ్డిగారు ఇరిపిన పతాకావిష్కరణోత్సవంతో ప్రారంభమయింది. రాష్ట్ర వ్యాపారమంత్రులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు, పద్మ విభూషణ మాడపాటి హనుమంతరావుగారల ఆగమనానంతరం వారికి గ్రామ ప్రముఖులు స్వాగతమిచ్చిరి. శ్రీ మారం శేఖరయ్యగారి అధ్యక్షతన వందేమాతరం పారాయణతో సభ ఆరంభింపబడింది. మంత్రిగారు భవన ప్రారంభోత్సవము చేసిన అనంతరం గ్రామములోని పంచాయితీ బోర్డు, కాంగ్రెసు సమితి, చేనేత సహకార సంఘం, చేనేతసంఘం గ్రామ్ బ్యాంకు, జిరె అంజాయత్ విద్యార్థి సంరక్షక సంఘము మున్నగు అన్ని సంస్థల పక్షాన సమష్టి సన్మాన పత్రం, శ్రీ యిరిగెల రంగారెడ్డిగారు సమర్పించారు. తర్వాత అల్పాహారం విందు ఇవ్వబడింది.

పశుప్రదర్శనము

మిర్యాలగూడ, ఏప్రిల్ 26

ఏప్రిల్ 23వ తేదీ సోమవారము నాడు మిర్యాలగూడెంలో శ్రీ రామచంద్రస్వామి వార్షికోత్సవ సందర్భముగా పశుప్రదర్శనము జరుపబడెను.

డా॥ యం. ఆనందరావు (పశువైద్య శాఖాధికారి నల్లగొండ జిల్లా) ఈ సందర్భములో పశువుల రోగములను గురించి, డెవలప్‌మెంటు బ్లాకులలో జరుగునది గురించి, పశు అభివృద్ధిగురించియు సవిస్తరంగా తెలియజెప్పిరి-

ప్రత్యేకసభలో శ్రీ ఎన్. ప్రతాపరెడ్డి సోలిపేట దేశముఖ్ గారి అధ్యక్షతన ప్రభుత్వ బహుమతులు మంచి పశువులను ప్రదర్శనంలోనికి తెచ్చిన వారికి పంచిపెట్టిరి.

విద్యార్థి సాంఘిక శిక్షణ శిబిరము

మహబూబ్ నగరము, ఏప్రిల్ 26

స్థానికంగా ఉన్న పత్తూరు వారి కళాశాలలో విద్యార్థి సాంఘిక శిక్షణ శిబిరము ఏప్రిల్ చివరివారములో ప్రారంభింపబడి మూడు దినముల కార్యక్రమముద్వారా విద్యార్థులయందు సేవాభావము జాతీయ భావములను రేకెత్తించుటయే గాక సెలవు దినములలో విద్యార్థులు తమ గ్రామములయందు ఎటువంటి సేవ చేయవలయునో, వివిధ ఉపన్యాసముల ద్వారా వివరిస్తూ శిక్షణ ఇవ్వబడును. తుదిరోజు బహిరంగ సమావేశము జరుగును. విపులముగా అన్ని విషయములను డి. రాజయ్య పంతులు, శిబిర కార్యదర్శి మహబూబ్ నగరము గారినుండి తెలుసుకొనవచ్చును. భోజన వసతులు ఈ శిబిరము తరఫున నే చేయబడును.

దొంగతనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

సోమాజీగూడాలోగల సికిరాజ్‌ఖాన్ అను నాతని ఇంట 23వ తేదీన దొంగలుపడి రు- 500 విలువగల వస్తువులను దోచుకొని పోయారు.

ఇంతేకాక ఇమ్లిబన్ లోని నయ్యద్ మహబూబ్ అలీ అనునాతని గృహంలో కూడా దొంగలు జొరబడి రు- 80 విలువగల వస్తువులు చోరీ చేశారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(ఎ- ఎస్-ఎస్)

చిక్కడపల్లిలో శ్రీరామనవమి

హైద్రాబాద్, ఏప్రిల్ 26

చిక్కడపల్లిలో శ్రీరామనవమి కమిటీ, అరుంధతీ మహిళల ఆధ్వర్యాన జరిగిన 9 రోజుల హరికథా కాలక్షేపం గతవారంతో ముగిసింది. హరిజన భాగవతార్ ఎన్. వి. జగన్నాథం కథా కాలక్షేపం జరిపారు. పి. సి. సి. అధ్యక్షులు జె. వి. నర్సింగరావు, అరిగె రామస్వామి, నంగం నర్సమ్మబాయి, ఎల్లా ప్రెగడ సీతాకుమారిగారు ఉపన్యాసాలిచ్చారు. సాంఘిక సేవా మంత్రి శ్రీ శంకరరావుదేవ్ తమ శాఖ తరఫున హరికథకునికి పెండికట్టు బహుకరించి హరికథా ప్రవీణ బిరుదమిచ్చారు. శ్రీరామనవమినాడు శ్రీ టి. నరసింలుగారు పెయ్యికుండికి అన్నదానం జరిపారు.

తెలంగాణ పితామహ

శ్రీ కంచర్ల నారాయణస్వామి

సికింద్రాబాద్, ఏప్రిల్ 26

ఇటీవల తెలంగాణ పితామహ బిరుదమును పొందిన శ్రీ కంచర్ల నారాయణస్వామిగారు సికింద్రాబాద్ సిటిజన్స్ ఫ్రంట్ అభ్యర్థి గా రావోపు సికింద్రాబాద్ మునిసిపల్ ఎన్నికలలో 1వ వార్డునుండి పోటీచేస్తున్నారు.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీ, తెలంగాణ పౌరసంఘంకలిసి ఈ సిటిజన్స్ ఫ్రంటుగా ఏర్పడినవి.

నేపాలీ ఆహ్వానం

ప్రధాని అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

నేపాల్‌లో పర్యటింప వలసిందిగా నేపాల్ రాజు పంపిన ఆహ్వానాన్ని భారత ప్రధాని నెహ్రూ అంగీకరించారు. కాని ఆ పర్యటనకు తేదీ నిర్ణయింపబడలేదు.

ఈ విషయం నేడు లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ చే తెల్లపింపబడింది.

నేపాల్‌లో పట్టాభిషేకోత్సవానికి భారత ప్రభుత్వం తరఫున ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, డిప్యూటీ విదేశాంగమంత్రి శ్రీ చాందా, విదేశాంగశాఖ కార్యదర్శి ప్రధాని పెద్దకొడుకు కూడా తెలుపబడింది. భారత ప్రజల తరఫున నేపాల్ రాజుకు ఒక బహుమానంకూడా ఇవ్వబడగలదట. (యు-పి-ఐ)

శుక్రవారంనాడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో (సుల్తాన్‌బజార్) డా॥ బి. శ. నాయక్ హృద్రోగాన్ని గురించి ప్రసంగిస్తారు

2 వ మహత్తర వారం

భారతాధ్యక్షునిచే ప్రథమ బహుమతి పొందిన చిత్రము.

శరవణభవ & యూనిటి పిక్చర్స్ వారి

'విధి విలాసము'

(తమిళము)

తెలుగు వ్యాఖ్యానముతో.

తా॥ నాగయ్య, యస్ వరలక్ష్మి, పద్మిని, శివాజీగణేశన్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

ప్రదర్శింపబడుచున్న ఇతర ప్రదేశములు.-

చౌదరి వరంగల్

(Trupix) చమ్రియా రిలీజ్.

నేటి రాత్రి 6 వ మహత్తరవారము నేటి రాత్రి

భరణీవారి "చింతామణి" (తెలుగు)

తా॥ భానుమతి, ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి.

దీపక్ మహల్

హైద్రాబాద్.

అజంతా

సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Cima.

రేపే సా॥ 3-30 గం॥ నుండి గొప్ప విడుదల.

అలహాద్ చిత్ర వారి

"సబ్‌సే బడా రుపయ్యా"

[హిందీ]

నటీనటులు:- శశికళ, ఆగా, సుందర్, అచిలసఖదేవ్, క్రిష్ణకాంత్, ప్రేమలత.

ఒకే పర్యాయము:- యాకుత్‌మహల్ హైద్రాబాద్ తాజ్‌మహల్ హైద్రాబాద్ రహత్‌మహల్ ముషీరాబాద్.

చిత్ర సికింద్రాబాదు. లక్ష్మి గుల్బర్గా. స్టేట్ పౌరంగాబాదు. ముకరమ్ జాల్నా. ప్రభాత్ బీదర్. రంజిత్ రాయచూర్,

భారత్ కరీంనగర్. శారద నాందేడ్. త్వరలో:- ఖమ్మంమెట్టా నిజామాబాద్‌లో విడుదలకానున్నది.

Trupix- సుందర్ పిక్చర్స్ రిలీజ్.

గొప్ప ఈద్ ఆకర్షణ

ఎ. వి. యం. వారి

భాయ్ భాయ్

తా॥ అశోక్‌కుమార్, కిశోర్‌కుమార్, నిమ్మి, శ్యామ, నిరూపరాయ్, రూప్‌కుమార్, ఓంప్రకాశ్ డేవిడ్.

దర్శకత్వం:- యం. వి. రామన్

సంగీతము:- మదన్ మోహన్

డైలాగ్స్ అండ్ లిరిక్స్:- రాజ్ మోహన్ క్రిష్ణ.

ఒకే పర్యాయము:- ప్రభాత్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

మరియు నిజాం రాష్ట్రమంతటిలోను.

(Trupix) కర్నాటక ఫిలిమ్ లిమిటెడ్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబీకులు పొగిడిన గొప్ప చిత్రము.

రంజిత్ వారి

"ఔరత్ - తేరి - యెహి - కహాని"

నటీనటులు:- నిరూపరాయ్, భారత్ భూషణ్, సులోచన, చంద్రశేఖర్, కమల్ కాంత్ మున్నగు వారు.

రచయిత:- పి. టి. మకరంధశర్మ.

మ్యూజిక్:- బులోసిరాణి.

లిబర్టి హైద్రాబాదు.

Trupix సుందర్ పిక్చర్ సర్క్యూట్ రిలీజ్.

Editedprinted Published by N. Narotham Reddy M.A. at the Golkondapublications Ltd Hyderabad